
# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ కోసం విస్తృతమైన ఏర్పాట్లు

**అనంతపురం, సెప్టెంబర్ 08 నవ భూమి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో సోమవారం నగరంలోని అనంతపురం - బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగానున్న స్థలంలో ఏర్పాటు చేస్తున్న రెండు హెలిప్యాడ్ లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సీఎం సెక్యూరిటీ అధికారులు తదితరులు పరిశీలించారు. అనంతరం శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ వద్ద నిర్వహించే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, జిల్లా కలెక్టర్,



ఎస్పీ, జాయింట్ కలెక్టర్, సీఎం సెక్యూరిటీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పలువురు మంత్రులు, శాసన మండలి,శాసన సభ్యులు, డైరెక్టర్లు, తదితర ప్రజా ప్రతినిధులు ఈనెల 10వ తేదీన నగరంలో నిర్వహించే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో పాల్గొనేందుకు వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీతో కలిసి ముందస్తు ఏర్పాట్ల, సెక్యూరిటీ పరిశీలన చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, ప్రధాన వేదిక, ముఖ్యమంత్రి వెళ్లే రూట్లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కోసం చాలా విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.




# నేడు అన్నదాత పోరు



**మాడుగుల సెప్టెంబర్ 9 నవభూమి:** వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు అనకాపల్లి లో పార్టీ రైతు విభాగం ఆధ్వర్యం లో నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమానికి నియోజక వర్గం లోని రైతాంగం పార్టీ శ్రేణులు హాజరు కావాలని నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాల నాయుడు సోమవారం విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో రైతులకు యూరియా అందకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , దీనికి ప్రతీకగా అధిష్ఠానం నిర్ణయం మేరకు అనకాపల్లి లో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కావున నియోజక వర్గం లోని పార్టీ రైతాంగం వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అనకాపల్లి వైసిపి పార్టీ కార్యాలయానికి చేరుకుని , అక్కడి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# 11వన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ బాపట్ల పర్యటన




**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పంచాయతీశాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ ఈనెల 11వ తేదీన బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అన్నిశాఖల జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం అయ్యారు.మడ అడవుల అభివృద్ధిలో భాగంగా సూర్యలంక బీచ్ వద్ద మడ మొక్కలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నాటుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు.పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు కావడంతో అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు.మంత్రి పర్యటన సజావుగా సాగడానికి సమగ్ర ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు.ఉపముఖ్యమంత్రి తెలుగు సినిమా రంగంలో ప్రముఖ కథానాయకుడు కావడంతో ప్రజల అత్యధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు.భద్రత ఏర్పాట్లు చూసుకోవాలని ఎస్పీకి సూచించారు. అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.బీచ్ వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.సముద్ర తీరం వెంట చెత్త, సీసా పెంకులు లేకుండా శుభ్రం చేయాలన్నారు.హెలిప్యాడ్ వద్ద ప్రోటోకాల్ పక్కాగా అమలు చేయాలన్నారు.స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు.పంచాయతీ శాఖ,డ్వామాశాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి,ఇంచార్జి సంయుక్త కలెక్టర్,డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు,ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులందరికీ అధునాతన రైస్ కార్డులు అందజేయాలి




**బాపట్ల - నవ భూమి :** జిల్లాలో లబ్ధిదారులందరికీ అధునాతన రైస్ కార్డులు అందజేయాలని ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ పౌర సరఫరాల అధికారులకు తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ ఈపాస్ మిషన్‌ను రైస్ డీలర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 4 లక్షల 71 వేల 3 వందల 82 మంది లబ్ధిదారులకు కొత్త అధునాతన రైస్ కార్డులను అందజేయుటకు 1123 ఈపాస్ మిషన్లు సరఫరా చేయబడ్డాయని ఆయన తెలిపారు.ఈ పాస్ మిషన్ల ద్వారా ఈనెల 15వ తేదీ నుండి అధునాతన రైస్ కార్డులను సిబ్బంది లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఈ కేవైసీ అనంతరం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.అధునాతన రైస్ కార్డులు అందజేయుటలో ప్రజా ప్రతినిధుల సహకారం పొందాలని ఆయన పౌర సరఫరా అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జమీర్ భాష,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షరమే అభివృద్ధి అజ్ఞానాన్ని తొలగించేది విద్య

**బాపట్ల - నవభూమి :** అన్నదానం ఆకలి తీరిస్తే అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుందని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇనకొల్లు పోలీసురావు అన్నారు.ప్రపంచాన్ని మార్చగలిగిన శక్తివంతమైన సాధనం విద్య అన్నారు.సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం స్థానిక లంకాలవ దగ్గర ఉన్న పేద గిరిజన విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్,పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్స్ అందించారు.ప్రతినెల పదిమందికి చేయూతనిద్దాం చైతన్య పరుద్దాంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి ఆకలి తీర్చేది అసలైన విద్య అన్నారు.అలాంటి విద్యను విద్యార్థులు దూరం చేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసరావు,రాష్ట్ర గిరిజన సమైక్య ప్రతినిధి ఏకశిరీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# తక్షణమే వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరించాలి

## బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచెర్ల హరి డిమాండ్

**అనంతపురం. సెప్టెంబర్ 08 నవభూమి:** అనంతపురం జిల్లా రుద్రంపేట బైపాస్ వాల్మీకి కళ్యాణ మండపంలో బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర చర్ల హరి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వాలు వాల్మీకులను మోసం చేస్తున్న తీరును ఎండగడుతూ వాల్మీకుల ఎస్టి అంశం పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం వాల్మీకులను అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేస్తోందని ప్రభుత్వం ఏర్పాటు 15 నెలలు గడుస్తున్నా సూపర్ సిక్స్ పథకాలు, నిరుద్యోగ భృతి కావచ్చు,గ్యాస్ సిలిండర్లు కావచ్చు 20 లక్షల ఉద్యోగాలు కావచ్చు అమలు జరగలేదని కానీ ఈనెల 10వ తారీఖున సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకుకి విచ్చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి ప్రభుత్వ పెద్దలను



నిలదీస్తామని చంద్ర చర్ల హరి హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగా 65 సంవత్సరాలుగా వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ అంశం పైన 50 లక్షల మంది వాల్మీకి బోయలో ఒకే నినాదంతో ప్రభుత్వ ఎమ్మెల్యే. ఎమ్మెల్సీ. ఎంపీలకు అర్జీల ద్వారా ఎస్టీ అంశం పైన ఎన్నో కార్యక్రమాలు ఉద్యమాలు చేస్తున్నామని కానీ కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ఉంది వాల్మీకులకు స్పష్టత ఇవ్వకపోతే మిమ్మల్ని నిరసనను తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నామని 50 లక్షల వాల్మీకి బోయల తరపున మేము పిలుపునివ్వడం జరుగుతోందని తద్వారా ప్రభుత్వం వాల్మీకుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలియజేస్తున్నాం అన్నారు.ముఖ్యంగా అనంతపురం జిల్లాలో ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ , విద్య ఉద్యోగం ఉపాధి విషయాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, భానుకోట శివ, తిప్పయ్య, శ్రీకాంత్, విజయ్, శశి కుమార్, సాయినాథ్ ,పోతలయ్య మద్దిలేటి ,తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ మార్కెట్లో ఉన్న యూరియా వెలికి తీయాలి

## ■ సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

**బాపట్ల - నవభూమి :** రాష్ట్రంలో యూరియా కొరత నివారించి బ్లాక్ మార్కెట్లో ఉన్న యూరియా ను వెలికి తీసి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాపట్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ నిరసన తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బాపట్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు కలసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాది రైతు ప్రభుత్వమని,రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రైతే రాజని,రైతే ఈ దేశానికి వెన్నుముఖ అని అధికారం లోకి రాకముందు కూటమి ప్రభుత్వం ప్రగల్భాలు పలికిందన్నారు. ఖరీఫ్ సిజన్ సమయం రైతులకు కలవాల్సిన ఎరువులు అందించడం లో కూటమి ప్రభుత్వం



పూర్తి గా విఫలం అయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియాను అందించడంలో ఘోరంగా విఫలమయ్యారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలిని బ్లాక్ మార్కెట్ ను నియంత్రించి ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల పరిస్థితి అతిదయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ మార్కెట్లో ఉన్న యూరియాను వెలికి తీసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాలను అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మామిడి బత్తుల అశోక్, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఫణీంద్ర, ఎలమంద తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు

# బాధ్యతతో వ్యవహరించాలి

## ■ జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

**బాపట్ల-నవభూమి :** ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పి జి ఆర్ఎస్‌లో వచ్చే ప్రతి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించిన వాటికి ఆడిటింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారుల కు సూచించారు. ఆడిటింగ్ చేయుటలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.

వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. యూరియా



పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు క్యూ లైన్ లో కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ వారికి షామ్యానాలు, మంచినీళ్లు అందుబాటులో ఉంచాలని, పోలీసులకు ఆయా కేంద్రాలలో విధులు కేటాయించాలని ఆయన అన్నారు. యూరియా కోసం వచ్చే రైతులకు కేంద్రాలలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రతి గ్రామాలలో గ్రామసభలు పెట్టి ఆ ఊరిలో వరి సాగు ఎన్ని ఎకరాల్లో చేయబడింది, ఎంత యూరియా సరఫరా చేశారు, ఇంకా ఎంత కావాలో వివరాలు తయారు చేయాలన్నారు. గ్రామసభలకు రైతులు రాకపోతే పొలాలకు వెళ్లి యూరియా సరఫరా పై వారికి అవగాహన కల్పించాలని,యూరియా సరఫరా లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు సృష్టించిన యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంఏవోలు, ఏ డి ఏ లను హెచ్చరించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో భూములు, పొలాలు, ఇండ్ల స్థలాల రీ సర్వే జరుగుతుందని, అదేవిధంగా స్వామిత్వ సర్వే కూడా జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. అందరూ ఈ సర్వేలో సహకరించి వారి ఆస్తులను కొలతలు వేయించుకొని ప్రాపర్టీ కార్డులు పొందాలని అన్నారు. ఎవరి ఆస్తులను వారే పరిరక్షించుకోవాలని ఆయన తెలిపారు.

ఈనెల 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జిల్లాలో ఆత్మహత్యలు ఎక్కువైనాయని, 15 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు వారు ఎక్కువగా ఆత్మహత్యలకు గురి అవుతున్నారని, ఈ ఆత్మహత్యల నుండి ప్రజలను కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్,పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10న అనంతపురంలో సూపర్‌హిట్ సభ

■ వాహనదారులు ఆంక్షలు పాటించి పోలీసులతో సహకరించండి
■ జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపు



**అనంతపురం సెప్టెంబర్ 08 నవభూమిబ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున ప్రజలు విజయోత్సవ సభలో పాల్గొనే అవకాశమున్నందున వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీసు వారు సూచించిన ఆంక్షలు తప్పకుండా పాటించి సహకరించాలని విజ్ఞప్తి. హైదరాబాద్ ? బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట. బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ - నార్పల క్రాస్ - బత్తలపల్లి - ధర్మవరం - ఎన్ఎస్ గేట్ - ఎన్ హెచ్ -44 మార్గంలో ప్రయాణించాలి.

కర్నూల్-తిరుపతి/చెన్నై వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియం పేట - బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ - నార్పల క్రాస్ -బత్తలపల్లి - కదిరి - మదనపల్లె మార్గంలో ప్రయాణిం చాలి. బళ్లారి-బెంగళూరు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా చెల్లికేర - తుమ్కూరు - నెలమంగళ - బెంగళూరు మార్గం లో ప్రయాణించాలి.బెంగళూరు - హైదరాబాద్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా ఎన్ఎస్ గేట్ - ధర్మవరం - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట - -44 మార్గంలో ప్రయాణించాలి.

తిరుపతి/చెన్నై-కర్నూల్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుంచి కాకుండా కదిరి - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట - ఎన్ హెచ్ 44 మార్గంలో ప్రయాణించాలి.బెంగళూరు - బళ్లారి వెళ్లే వాహనాలు అనంతపురంకు రాకుండా బెంగళూరు - నెలమంగళ - తుమ్కూరు - చెల్లికేర మార్గంలో ప్రయాణించాలి.

# 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' విజయోత్సవ సభ

## మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అనంతపురం, సెప్టెంబర్ 8 (నవభూమి)** అనంతపురం ఇంద్రప్రస్థనగర్‌లో ఈ నెల 10న జరగనున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ'లికు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ముఖ్య నాయకులతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో సభ విజయవంతం కావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లపై చర్చ జరిగింది.తరువాత మంత్రి భోజన వసతులు, పార్కింగ్ స్థలాలు వంటి అంశాలను స్వయంగా పరిశీలించి, సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరగనున్న లి'సూపర్ సిక్స్-



సూపర్ హిట్ విజయోత్సవ సభ'లిలో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని గొట్టిపాటి పిలుపునిచ్చారు.

# పొంగూరులో యూరియా వాడకంపై రైతులకి అవగాహన సదస్సు

**పిఎండిఎస్ విత్తనాలు వెయ్యండి యూరియాను తగ్గించండి**

**ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇంచార్జ్ బాలకిషోర్, వీహెచ్ఏ విజయమ్మ**



**మర్రిపాడు-నవభూమిన్యూస్:** పొంగూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏఈఓ వెంకటేశ్వర్లు,వీహెచ్ఏ విజయమ్మ,వీఆర్వో రాజశేఖర్, పకృతి వ్యవసాయం యూనిట్ ఇన్చార్జి బాలకిషోర్ పంటలకు యూరియా వాడకంపై రైతులకి అవగాహన సదస్సు నిర్వహించారు సందర్భంగా వీహెచ్ఏ విజయమ్మ మాట్లాడుతూ యూరియా ఎక్కువ మోతాదులో వాడడం ద్వారా నత్రజని శాతం అధికమవడం వల్ల చౌడు భూమి మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్రమంగా నేల మొద్దు బారడంతోపాటు పంటల దిగుబడి కూడా తగ్గుతుంది దీనివల్ల రైతులు ఎక్కువ శాతం నష్టపోయే అవకాశం ఉందని అన్నారు అదేవిధంగా కార్యక్రమంలో పకృతి వ్యవసాయం యూనిట్ ఇన్చార్జి బాలకిషోర్ మాట్లాడుతూ యూరియా బదులుగా ప్రధాన పంటకు ముందు విత్తనాలు తొలకరి వర్షాలకు ముందు అంటే ప్రధాన పంటకు ముందు 30 రకాల జిలుగులు, జనుములు, పిల్లి పెసర్లు, ఆవాలు, సజ్జలు, రాగులు, మొక్కజొన్న విత్తనాలు, మొదలైన విత్తనాలను వేసుకోవడం ద్వారా నేలలో కర్బన శాతం పెరగడమే కాకుండా , వివిధ రకాల వేరు వ్యవస్థల ద్వారా భూమి బాగా గుల్లబారుతుంది తద్వారా ప్రధాన పంటకు వాడే ఎరువులు మోతాదు తగ్గి పిండి మందుల శాతం సగానికి పైగా తగ్గి రైతులకు అధిక దిగుబడులు సాధించవచ్చు కనుక ప్రతి ఒక్క రైతు పై తెలిపిన పద్ధతులు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖాదర్ పూర్ ఐసిఆర్పి నవ్య, వెంకట సుధ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ స్పోర్ట్స్‌డేలో బాలబాలికలను అభినందించిన జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి




**బాపట్ల - నవభూమి :** రాష్ట స్థాయి తిరుపతి లో జరిగిన నేషనల్ స్పోర్ట్స్ డే లో భాగంగా బాపట్ల జిల్లా కు చెందిన బాల బాలికలు (జె పంగులూరు) ప్రతిభ కనబరిచి కోకో లో గోల్డ్ మెడల్ , మరో విభాగం వెయిట్ లిఫ్టింగ్ పురుషుల భాగం లో గోల్డ్, సిల్వర్ కైవసం చేసుకున్నారు, అథ్లెటిక్స్ లాంగ్ జంప్ లో రెండో స్థానం సిల్వర్ మెడల్ కైవసం. జోనల్ విభాగంలో బాక్సింగ్ విభాగంలో 3 గోల్డ్, బాలుర విభాగంలో 1గోల్డ్ బాపట్ల జిల్లా కు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరినందున సోమవారం జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ జె వెంకట మురళి చేతుల మీదుగా నగదు, మెడల్స్ అందుకున్నారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోము

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల - నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.ఫిర్యాదిదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదుల పూర్వాపరాలను విచారించి,వాస్తవమైనట్లయితే చట్టపరిధిలో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.పోలీసు అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. అత్తారింటి వేధింపులు, కుటుంబ కలహాలు,భూ వివాదాలు,ఆర్థిక మోసాలు తదితర సమస్యలపై మొత్తం 52 అర్జీలు పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించబడినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్,పీజీఆర్ఎస్ సెల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దేరు జలాశయం ద్వారా 404 క్యూ సెక్కుల నీరు విడుదల



**మాడుగుల సెప్టెంబర్ 9 నవభూమి:** మండలం లోని వర్షాల కారణం గా పెద్దేరు జలాశయం నుండి సోమవారం తెల్లవారు జామున 404 క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు పెద్దేరు జలాశయ ఏఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలాశయం నీటి మట్టం 137 మీటర్లు కాగా, సోమవారం తెల్లవారు జాము కు 135.60 మీటర్లకు చేరుకుంది. అలాగే జలాశయంలో 6 మిల్లీ లీటర్ల వర్షపాతం నమోదయింది.జలాశయం లోకి 404 క్యూ సెక్కూల నీరు చేరడం తో స్పిల్ వే ద్వారా 344 క్యూ సెక్కులు , రాచకట్టు ద్వారా 20 క్యూ సేక్కులు , ఆర్ ఎం సి ద్వారా 40 క్యూ సిక్కులునీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 | హైదరాబాద్
మంగళవారం
09 । సెప్టెంబర్ । 2025

# అంతర్జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవం



**ఆదోని,సెప్టెంబరు8(నవభూమి ప్రతినిధి):** ఆదోని లయన్స్ క్లబ్ వారిచే సోమవారం అంతర్జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఫిజియోథెరపీ డాక్టర్లు జహీదు, డాక్టర్ అబ్దుల్ ఖాలిక్, తదితరులు ఫిజియోథెరపీ యొక్క ప్రాముఖ్యతను, ఉపయోగం గురించి మాట్లాడినారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ అనేది కీళ్లు, ఎముకలు, నరాల జబ్బులు ఉన్న వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎక్కువ రోజులు మంచం మీద ఉండే రోగులకు, వృద్దులకు ఫిజియోథెరపీ చాలా బాగా పనిచేస్తుందని అన్నారు. ముఖ్యంగా ఎముకల కీళ్ల ఆపరేషన్ల అనంతరం ఫిజియోథెరపీకి చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. ఫిజియోథెరపీ గురించి ప్రజలందరూ తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతయినా ఉందన్నారు. ఈ సందర్బంగా ప్రముఖ ఫిజియోథెరపీ డాక్టర్లు జహీదు, అబ్దుల్ ఖాలిక్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.గోపినాథ్‌తో పాటు ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్త, కోశాధికారి వనపరాజు, విశిష్ట సభ్యులు ఓంప్రకాష్, నీలమోహన్, గోవింద రాజమూర్తి, జితేంద్ర, రవీంద్ర, రాజేంద్ర, తదితరులు పాల్గన్నారు.

# జిల్లా గ్రంధాలయంలో చదివి ఉద్యోగాలు సాధించిన టీచర్స్‌కు సన్మానం





**అనంతపురం. సెప్టెంబర్ 08 నవభూమి:** నేడు అంతర్జాతీయ అక్షరాష్యత దినోత్సవ కార్యక్రమం ను సోమవారం జిల్లా కేంద్ర గ్రంధాలయం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ను పురస్కరించుకొని స్థానిక కె ఎస్ ఆర్ హై స్కూల్ నందు పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు.జిల్లా కేంద్ర గ్రంధాలయం లో గల ఆడిటోరియం నందు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి పి. రమ అధ్యక్షతన జరిగిన సమావేశం నకు ముఖ్య అతిథులుగా డాక్టర్ బృంద ఏ ఏ ఓ సీనియర్ ఆడిటర్ పాల్,రిటైర్డ్ టీచర్ శ్రీరాములు, డాక్టర్ రామలింగయ్య, రిటైర్డ్ డి.ఎస్.పి ఎక్సయిస్ హరి తదితరులు పాల్గొన్నారు. సందర్బంగా వక్తలు మాట్లాడుతూ అందరు అక్షరాస్యులు గా రానించి నూరు శాతం అక్ష రాస్యతను సాధించాలని ఉద్గటించారు.అదేవిధంగా ఇటీవల డీఎస్సీ నందు అనంతపురం జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు చదివి టీచర్ ఉద్యోగాలు సాధించిన 9 మంది ఉద్యోగుల టీచర్లకు ఘనంగా సన్మానించారు. 1.హరీష్,2 హరికృష్ణ 3 రాజేష్ 4 పవన్ కళ్యాణ్ 5 నందకిషోర్ 6 సోమశేకేర్ 7 వీణ 8 ఆంజనేయులు 9రాఘవరెడ్డి 9 మంది టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరీ యన్ పీ కమ్మన్న, గ్రంధాలయం అధికారులు గోవిందు గ్రంధాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# దాన గూడెం ఎస్సీ ప్రజానీకానికి రక్షణ కల్పించండి

## దళిత సేనవ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ విజ్ఞప్తి



**దెందులూరు సెప్టెంబర్ 8 నవ భూమి :** ఏలూరు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కె. ప్రతాప్ శివ కిషోర్ ని దళితసేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ అధ్యక్షతన దళిత సేననాయకులు కలిసినారు ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా కైకలూరు పట్టణ శివారు దాన గూడెం గ్రామ ఎస్సీ ప్రజలకు రక్షణ కల్పించాలని ఎస్పీకి విజ్ఞప్తి చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఇటీవల దాన గూడెం కు చెందిన దినేష్ బాబు అజయ్ లపై కొంతమంది అగ్రవర్ణ వ్యక్తులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడినందున వీరు పై జరిగిన దాడిని దళిత సేన తరుపున రవి ప్రకాష్ ఖండించారు ప్రస్తుతం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వీరుకి వైద్య చికిత్స జరుగుతున్నందున వీరిని దళిత సేననాయకులు పరామర్శించారు ఎస్పీని కలిసిన దళిత సేన నాయకులు ఏలూరు జిల్లా దళిత సేన ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ దళిత సేన ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ దళిత సేన ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్క పాము చంటి దళిత సేన ఏలూరు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ముత్యాల ఝాన్సీ లక్ష్మి పెదవేగి మండలం మహిళా అధ్యక్షురాలు పానమాల మల్లేశ్వరి తదితరులు ఉన్నారు.

# ఆపదలో ఆపన్న హస్తం అందిస్తూ దూసుకుపోతున్న ఎమ్మెల్యే చింతమనేని

**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి :** బాధల్లో ఉన్న పేద మధ్య తరగతి ప్రజలకు భరోసా కల్పిస్తూ వారికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్య సేవలు అందేలా చూడడంతో పాటు మరింత ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ లను అందిస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాధిత కుటుంబాలకు స్వయంగా అందజేశారు.. అన్ని విధాల వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పెదవేగి మండలం పెదకడిమి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కూచిపూడి రత్నకుమారికి రూ.65000, ఉండవల్లి లక్ష్మీకి రూ. 30,028, బొప్పన ఉమ మహేశ్వరావుకి రూ . 81,900 సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించిన చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్అదేవిధంగా పెదపాడు మండలం అప్పనవీడులో నల్లమోతు సునీతకి రూ 3 లక్షలు , ఏపూరు గ్రామంలో గుడిపూడి జయలక్ష్మి రూ. 42,118 సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించిన చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి అందజేశారు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారులి



# సూపర్ 6 - సూపర్ హిట్ సభ ఏర్పాటు పనులను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

**అనంతపురం ,సెప్టెంబర్ 8 నవభూమి:** అనంత పురంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్ రాష్ట్రస్థాయి సభను ఈ నెల 10న నిర్వహించనున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా ముఖ్య నేతలంతా హాజరవుతున్న సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న పనులను పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు అధికారులు సోమవారం మధ్యాహ్నం నిర్వహణ ఏర్పాటు పనులను పర్యవేక్షించారు.అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ,రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, డి ఐ జి సిమోషి, అనంతపురం ఎస్పీ జగదీష్, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న పలువురు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సభా వేదిక ప్రాంగణం, ప్రత్యేక గ్యాలరీలు,

హెలిప్యాడ్,వాహన పార్కింగ్ స్థలాలు పరిశీలించి వివిధ ఏర్పాట్ల అంశాలపై చర్చించారు.అనంతరం రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ

ఈనెల 10వ తేదీన జరిగే విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మొదటి సంవత్సరంలోనే ప్రజలకు అందించిన నేపథ్యంలో ఈ సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు సంయుక్తంగా కలిసి సభ నిర్వహణఏర్పాట్లపై సమన్వయంతో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.లి రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ముఖ్య నాయకులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు మంత్రి తెలిపారు. సభా నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్రంలో సంక్షేమాన్ని రెట్టింపు చేశామని,15 నెలల పాలన పై అనంతపురంలో జరిగే ఈ బహిరంగ సభలో ప్రజలకు వివరించడంజరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలుగుదేశం జనసేన ,బిజెపి కృషి చేసినట్లు తెలిపారు. విజయోత్సవసభ నిర్వహణలో ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వివిధ కమిటీలు వేశామని మంత్రి తెలిపారు. రైతులకు ప్రజలకు జీవనాడి అయిన హంద్రీనీవా ద్వారా జరిగిన అభివృద్ధి పనులపై ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బుధవారం నాడు జరిగే ఈ విజయోత్సవ కార్యక్రమంలో ప్రజలు ఎంతో ఉత్సాహంగా, స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు.అంతకుముందు సభ వేదిక ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ , స్టాంప్ శాఖ మంత్రివర్యులు అన గానిసత్యప్రసాద్ , మున్సిపల్ శాఖ మంత్రివర్యులు నారాయణ, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ , గనుల శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ , అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, కళ్యాణ్‌దుర్గం ఎమ్మెల్యే అమిలినేని





సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ , రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ మరియు జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు వెంకటశివుడు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు ముఖ్య నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐ నారాయణ రావుకు చిరు సత్కారం



**మాడుగుల సెప్టెంబర్ 9 నవభూమి:** మాడు గుల మండల కేంద్రం మాడుగులలో వినాయక ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని వినాయక నిమజ్జనం లో ఎటువంటి అల్లర్లు గొడవలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన మాడుగుల ఎస్సై జి నారాయణరావు కు మాడుగుల కు చెందిన భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు సోమవారం ఉదయం ఘనంగా సాలువా కప్పి మెమొంటో అందించి సత్కరించారు. ప్రముఖ సిద్ధాంతి భమిడిపాటి సుబ్రహ్మణ్య శాస్త్రి సూచన మేరకు చంద్ర గ్రహణం కారణంగా వినాయక చవితి తొమ్మిది రోజులు మాత్రమే వినాయక ఉత్సవాలు నిర్వహించాలని తెలియజేయడంతో గ్రామంలో ఉన్న వినాయక ఉత్సవాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు 9 రాత్రులు అనంతరం వినాయకుడిని నిమజ్జనం చేసారు. అయితే ఈ తొమ్మిది రోజులు పాటు గ్రామంలో ఎక్కడా కూడా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా గొడవలు అల్లర్లు లేకుండా పోలీసులు నిత్యం గ్రామంలో తిరుగుతూ నిమజ్జనం జరిగే సమయంలో ఎస్సై నారాయణ రావు ఆధ్వర్యంలో ముందు జాగ్రత్తలు తీసుకోవడం తో ఎటువంటి అల్లర్లు జరగలేదని ఆనందం వ్యక్తం చేస్తూ భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు ఎస్ఐ నారాయణ రావు ను ఘనంగా సాలువ కప్పి మెమొంటో అందించి సత్కరించారు. మీరు అందరూ సహకారం అందించడంతో వినాయక ఉత్సవాలు ఘనంగా జరిగాయని ఎస్ఐ తెలిపారు.

ఈ కార్యక్రమం లో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు గౌరీపట్టపు మహేష్ కుమార్ , అల్లూరి సీతారామరాజు సేవా సంఘం అధ్యక్షులు మండల సతీష్ , జాగాని ఈశ్వర రావు , పుట్టా బలరాం , మానేపల్లి రామకృష్ణ , పేలూరి కృష్ణారావు , మణికంఠ , చందు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే ఘనవిజయం ఖాయం

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి : –** పార్లమెంట్‌లో ఎన్డీయేకు పూర్తి మెజారిటీ ఉందని ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ గెలుపు ఖాయమని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం అదనపు పొగాకు కొనుగోళ్లకు కేంద్రం అనుమతిపై ఎంపీ హర్షం. వ్యక్తం చేశారు.పొగాకు రైతుల కోసం తాను పడ్డ శ్రమ ఫలించినందుకు సంతోషం గా ఉందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ.

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే ఘనవిజయం సాధిస్తుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఎంపీలు పాటించాల్సిన నియమ నిబంధనలపై సోమవారం ఉదయం టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణ దేవరాయలు నివాసంలో పార్టీ ఎంపీలకు శిక్షణా సమావేశం జరిగింది. ఈసమావేశంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ పాల్గొన్నారు. అనంతరం, మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. పార్లమెంటు ఉభయ సభల్లో ప్రస్తుతం ఉన్న సభ్యులు 781మంది కాగా, విజయం సాధించడానికి 391 అనుకూలంగా ఓటేస్తే చాలునని, కానీ ఎన్డీయేకు లోక్‌సభలో 293 మంది, రాజ్యసభలో 129 మంది మొత్తంగా 422 మంది సభ్యుల బలంఉందన్నారు. అంటే విజయానికి అవసరమైన దానికంటే 31 మంది సభ్యులు ఎక్కువే ఉన్నారు. ఎన్డీయేతర పార్టీల నుంచి కూడా అనేక మంది మద్దతు ఇస్తున్న పరిస్థితుల్లో ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సునాయాసంగా విజయం సాధిస్తారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఏ ధైర్యంతో తమ అభ్యర్థిని నిలబెట్టాయో తెలియదన్నారు. ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్న తాము మాత్రం తమ పార్టీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్ సూచనల ప్రకారం రాధాకృష్ణన్ కి అనుకూలంగా ఓటు వేసి ఆయనను ఉపరాష్ట్రపతిగా గెలిపిస్తామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

ప్రజా జీవితంలో నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగి, వివాదరహితమైన ఎంపీగా, ఎన్నో పార్లమెంట్ కమిటీలకు చైర్మన్ గా, గవర్నర్ గా, పనిచేసిన రాధాకృష్ణన్ గారు గొప్ప పరిపాలనా నైపుణ్యాలు కలిగిన వ్యక్తి అని, అటువంటి వ్యక్తిని ఎన్డీయే తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడం ప్రధాని నరేంద్ర మోదీ గారి దూర దృష్టికి నిదర్శనం అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. జార?ండ్, తెలంగాణ, పుదుచ్చేరి, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు గవర్నర్ గా పనిచేసిన సమయంలో కూడా ఆయన ఎటువంటి వివాదాలు లేకుండా పనిచేశారని, అటువంటి నేత ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తేవడంతోపాటు, రాజ్యసభ చైర్మన్ గా కూడా సభను సమర్థవంతంగా నడపగలరనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా సోమవారం ఢిల్లీ వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో జరిగిన ఎంపీల సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ ఎన్నిక సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీలకు నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు.

**అదనపు పొగాకు కొనుగోళ్లకు అనుమతిపై కేంద్రానికి ధన్యవాదాలు..**

స్వల్ప పెనాల్టీతో అదనపు పొగాకు కొనుగోళ్లకు అనుమతిస్తూ కేంద్రం గెజిట్ ఉత్తర్వు జారీచేయడంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ?పొగాకు రైతుల సమస్యలపై ఇటీవల ప్రధాని సహా కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేసిన విషయాన్ని ప్రస్తావించిన ఎంపీ.. తమ శ్రమ ఫలించినందుకు సంతోషంగా ఉందని, రైతుల ఇబ్బందులను తెలుసుకుని, తమ విజ్ఞప్తులను మన్నించి కేవలం 1 నుంచి4 శాతం స్వల్ప పెనాల్టీతో అదనపు పొగాకు కొనుగోళ్లకు అనుమతించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఏలూరు జిల్లాలో అధికంగా పొగాకు పండిస్తున్న రైతులతో పాటు రాష్ట్రంలోని పొగాకు రైతులందరికీ ఎంతో మేలు చేకూరుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.


# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- **అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు:డిఆర్ఓ మలోలా**
- **పిజిఆర్ఎస్ ద్వారా 401 అర్జీల స్వీకరణ**

**అనంతపురం సెప్టెంబర్ 8 నవభూమి:**తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి మలోలా ఆదేశించారు.సోమవా రం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ తో పాటు జడ్పీ సీఈఓ శివశంకర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్ , తిప్పే నాయక్ , వ్యవసాయ శాఖ జె.డి. ఉమా మహేశ్వరమ్మ, పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మలోలా మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీతగడువులోపు తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్..లేకుండాఅర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు

సమస్యలపై అర్జీదారులు పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చినప్పుడు వారిని గౌరవంగా మాట్లాడాలని సమస్యకు పారదర్శకంగా పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. డివిజన్, మండల స్థాయిలో జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలలో శాఖ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. రెవెన్యూ, జడ్పీ, డిపిఓ, మునిసిపల్, డి ఆర్ డి ఏ, విద్యా ,డ్వామా, పంచాయతీ తదితర శాఖల్లో పెండింగ్ లో ఉన్న అర్జీలను సచ్చడమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ఆదేశించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.



# పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు సెప్టెంబర్ 8 నవ భూమి :** లి"దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు అధికారులు ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న దెందులూరు మండలానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శ్రీరామవర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నేత దెందులూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరు నాని బాబుతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. టిడిపి నాయకులు సురేష్ అధికారులు ఉన్నారు

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు: జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్


**అనంత పురం సెప్టెంబర్,8 : నవ భూమి:** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు.సోమవారం పుట్టపర్తి లోని కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తోపాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ,డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

(1) ధర్మవరం మండలం సిసి కోట గ్రామానికి చెందిన టి సూర్యనారాయణ తన భార్యకు ఆరోగ్యం సరిగా లేదని చెవుడని సదరం కార్యక్రమం ద్వారా సర్టిఫికెట్ పొంది ఉన్నానని తన భార్య పేరు మీద వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరియున్నారు.(2) ధర్మవరం మండల కేంద్రానికి చెందిన ఏ. లక్ష్మీదేవి తన భర్త ఆరోగ్యం సరిగా లేక చనిపోయారని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఇప్పించాలని అభ్యర్తించారు.ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి–62 , పెనుకొండ–91, ధర్మవరం–44, మరియు కదిరి–36 అర్జీలు, మొత్తం 233 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 | హైదరాబాద్ | మంగళవారం | 09 । సెప్టెంబర్ । 2025

## సమృద్ధిగా యూరియా: ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి-నవభూమి:** రాష్ట్రంలో యూరియా లభ్యత సమృద్ధిగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. దానిని సమర్థంగా, సక్రమంగా రైతులకు అందేలా చూడాలని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి యూరియా సరఫరా, ఉల్లి కొనుగోలు, తురకపాలెంలో ఆరోగ్య పరిస్థితిపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 టన్నుల యూరియా అందుబాటులో ఉందని.. మరో 10 రోజుల్లో 23,592 టన్నులు రాష్ట్రానికి వస్తుందని అధికారులు ఆయనకు వివరించారు. వెంటనే సీఎం అక్కడికక్కడే కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రి జేపీ నడ్డాతో ఫోన్లో మాట్లాడారు. కాకినాడ తీరానికి చేరుకున్న నౌకలోని యూరియాలో 7 రేక్‌లను తమకు కేటాయించాలని కోరగా.. నడ్డా సానుకూలంగా స్పందించారు. దీంతో రాష్ట్రానికి అదనంగా 50 వేల టన్నులు కేటాయించినట్లయిందని అధికారులు చెప్పారు. యూరియా పంపిణీలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి, ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని సీఎం ఆదేశించారు. 'నిత్యావసర వస్తువుగా ఉన్న యూరియాను బ్లాక్ మార్కెట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కొందరు కావాలని రాజకీయ దురుద్దేశాలతో చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాలి. ఇదే సమయంలో... అధిక మోతాదులో ఎరువుల వాడకంతో కలిగే నష్టాన్ని రైతులకు వివరించాలి. ఎరువుల వినియోగాన్ని తగ్గించిన రైతులకు ప్రోత్సాహకంగా సబ్సిడీని వారి ఖాతాల్లో జమ చేసే విధానంపై చర్యలు తీసుకోవాలి. వచ్చే రబీ సీజన్‌కు ఇప్పటికే యూరియా సరఫరా ప్రణాళికలు సిద్ధం చేయాలి' అని నిర్దేశించారు. యూరియా సరఫరాపై మరోమారు జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజన్‌లో ముందుగానే సాగునీరు ఇవ్వడం వల్ల పంటల సాగు ఎక్కువ చేశారన్నారు.


## బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి

**భాజాపా మండల అధ్యక్షురాలు చీకటి లక్ష్మీ ప్రసన్న**



**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి :** భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్తామని దెందులూరు మండలం భాజపాధ్యక్షులు చీకటి లక్ష్మి ప్రసన్న అన్నారు. మంగళవారం దెందులూరు మండలంలోని కొత్త కమ్మవారిగూడెం పాత కమ్మవారిగూడెం, దెందులూరు గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను కూటని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భాజాపా సీనియర్ నాయకులు మందూరి బుజ్జి గోపాల్,దాసరి వీర్రాజు, తోట ఆంజనేయులు, చీకటి ప్రభు చౌదరి, భాజాపా నాయకులు. పాల్గొన్నారు.

## దళిత రైట్ ఫోరం నాయకులు నూకపెయ్య కార్తీక్ మృతి



**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి :** ఏలూరు నగరానికి చెందిన ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరమ్ నాయకుడు నుకపెయ్యి కార్తీక్ 45 గుండె పోటుతో సోమవారం మృతి చెందారు. శాంతినగర్ లోని ఆయన ఇంటి వద్ద ఉండగా ఒకసారిగా గుండెపోటు రావడంతో వెంటనే కుటుంబ సభ్యుల అతన్ని ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు పర్యశించిన వైద్యుల్లతను అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. కార్తీక్ మృతికి నగరంలోని దళిత సంఘాలు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపాయి.

## చంద్రగ్రహణం అనంతరం తెలుసుకున్న శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయం



**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి :** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయాన్ని మూసివేసిన ప్రధానార్చకులు మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయాన్ని తెలిసి ఆలయంలో సంప్రోక్షణ చేసి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు అనంతరం భక్తులు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకున్నారు.

## దోమలు పెరగకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**దెందులూరు సెప్టెంబర్ 8 నవ భూమి :** వర్షాకాలంలో దోమలు కుట్టడం ద్వారా, నీటి కాలుష్యము ద్వారాను మనకి అంటు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది కాబట్టి పట్టణ ప్రజలు పట్టణ ఆరోగ్య కేంద్రం సేవలు వినియోగించుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు గజ్జల వారి చెరువు పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శించి అక్కడ రోగులతో మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు ఎక్కువగా కురవడం వలన దోమలు వృద్ధి చెందిదాము కాటు ద్వారా మనకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా మొదలుకు జ్వరాలు సంక్రమించే అవకాశం ఉంది అలాగే నీటి కాలుష్యము ద్వారా టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు కామెర్లు, జిగట విరోచనాలు ( డీసెంట్రీ ) మొదలగు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు దోమలు వృద్ధి చెందే నీటి నిల్వ ప్రాంతాలైన తొట్టెలు డ్రమ్ములు, వర్షపు నీటి నోవా ప్రాంతాలు రుబ్బు రోలు ఫ్లవర్ వాసులు ఫ్రిజ్ వెనుక బాక్స్ ఎయిర్ కూలర్స్ వారానికి ఒకటే లేఖ రెండు సార్లు పరిశుభ్రపరుచుకోవాలని తద్వారా దోమల వృద్ధిని అరికట్టుకోవచ్చని దోమ కుట్టకుండా చూసుకోవాలని సూచించారు , కాచి చల్లార్చి నీళ్లు త్రాగాలని, వేడివేడి ఆహార పదార్థాలు భుజించాలని రోడ్ల పక్కన అమ్మే ఆహార పదార్థాలు తినరాదని ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని అప్పుడే టైఫాయిడ్ డయేరియా వంటి వ్యాధులు నరికట్టుకోవచ్చని సూచించారు, భోజనానికి ముందు హ్యాండ్ వాష్ చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గజ్జల వారి చెరువు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**మునగపాక-నవభూమి:** మండలంలోని నారాయుడుపాలెంలో విద్యుదాఘాతానికి గురై రైతు మృతిచెందారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ పి.ప్రసాదరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని నారాయుడుపాలెం గ్రామానికి చెందిన రైతు ప్రసాదుల సన్యాసిరావు (46) సోమవారం మధ్యాహ్నం పొలం పనుల్లో భాగంగా కల్లానికి బయలుదేరారు.

దారిలో గట్టుపై పడిఉన్న కరెంటు వైర్లు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సమీపంలో వున్న రైతులు చూసి ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. భార్య వెంకటలక్ష్మి, కుటుంబ సభ్యులు వచ్చి కన్నీరుమున్నీరు అయ్యారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

## సర్వేల పేరుతో మా దుంప

# తెంచుతున్న ప్రభుత్వం!

- ఆర్టిఐ కింద సమాచారం ఇవ్వాలంటే నాకు అరవై రోజులు కూడా చాలదు!
- కార్యాలయానికి వస్తేనే వివరాలు ఇస్తాను?
- పంచాయతీ కార్యదర్శులు నిలదీత



**సంగం, నెల్లూరు జిల్లా, నవభూమి:** ఆర్టిఐ చట్టం కింద సమాచారం ఇవ్వటానికి సమయమే లేదు మాకు అరవై రోజులు కూడా చాలదు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం ఒక పక్క సర్వేల పేరుతో మా దుంప తెంచుతుంటే మధ్యలో ఆర్టిఐ యాక్ట్ కింద సమాచారం అడిగే వీళ్ళేంది. సోమవారం నాడు ఆర్టిఐ యాక్ట్ అప్పీల్ విచారణ సమయంలో సంగం పంచాయితీ కార్యదర్శి సంగం మండలంలోని డిప్యూటీ ఎంపిడిఓ, ఇంచార్జి ఎంపిడిఓ జివి ఎస్వి ప్రసాద్‌తో ఆవేశంగా ఈ వ్యాఖ్యలు చేశారు. సమాచారం ఇవ్వలేదని ఓ కార్యకర్త అప్పీల్ చేయగా సోమవారం విచారణకు రావాలని తెలిపిన సంగం మండల ఎంపిడీఓ సెలవు పెట్టి ట్రైనింగ్ కు వెళ్ళడంతో ఇన్ చార్జ్ అధికారిగా ప్రసాద్ కి ఇచ్చారని వారు తెలిపారు. విచారణ సమయంలో ఏఓ కూడా హాజరు కావాల్సియుండగా వారు గైర్హాజరయ్యారు. ఏమిటా అని ఆరాతీస్తే వారికి ఎంపిడీఓగా ప్రమోషన్ రావడంతో తన సీటు ఎక్కడ ఉందో చూసుకోవటానికి వెళ్లారని తెలిసింది. ఆర్టిఐ యాక్ట్ క్రింద విచారణ ఉదయం 11:00గంటలకు ఉందని తెలిసి కూడా ఆమె మధ్యాహ్నం పన్నెండు గంటల తరువాత కార్యాలయానికి వచ్చారంటే విధుల నిర్వహణలో ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నారో అర్ధం అవుతుంది. ఇదిలా వుంటే.. అప్పీలుదారు కార్యాలయానికి హాజరైన తరువాత సీనియర్ అసిస్టెంట్ కార్యదర్శులను ఫోన్ చేసి పిలవడం ఆర్టిఐ యాక్ట్ కి వారు ఇస్తున్న గౌరవానికి అద్దం పడుతోంది. వచ్చిన కార్యదర్శులు ఎవరు కూడా అడిగిన సమాచారం ఇవ్వకపోగా ఆర్టిఐ యాక్ట్ నే కించపరిచేలా మాట్లాడుకోవడం వారి నిజాయితీకి నిదర్శనం. దీంతో అప్పీలుదారు కమిషన్ కు ఫిర్యాదు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అన్నారెడ్డిపాలెం కార్యదర్శి టి మల్లిఖార్జున మాత్రం ఈఓఆర్డీ అడిగిన ప్రశ్నలకు సమాచారం ఇవ్వడానికి మాకు తీరిక ఎక్కడుంది? మాకు అదే పనా అంటూ.. మా ఆఫీస్ కి వచ్చి కావలసిన సమాచారం చూసుకోమని నేను లెటర్ పంపించాను అని సమాధానం ఇచ్చారు. పెరమన పంచాయతీ కార్యదర్శి గంగాధర్ ఈ దిక్కుమాలిన ప్రభుత్వం అప్పగించిన సర్వేలు చేయలేక దానికే మా సమయమంతా పోతుందని నిర్లక్ష్యంగా, హేళనగా మాట్లాడటం ఆయన నిజాయితీకి దర్పణం పడుతోంది. ఈ తంతు అంతా చూసిన పలువురు మేధావులు పాపం వీరికి పని లేకుండా గత ప్రభుత్వం జీతాలు ఇస్తూ, వీరి పనికూడా వాలంటీర్ల ద్వారా చేపించే సరికి వీరు హాయిగా ఉన్నారని హేళన చేస్తున్నారు. కనుక ఈ ప్రభుత్వం కూడా ఈ సర్వేలు ఇతరుల నెత్తిన వేసి వీరికి ఇంటివద్ద నిద్రపోవడానికి అవకాశం ఇవ్వాలని మద్దతు తెలుపుతున్నారు.

## పదోన్నతిపై డ్వామా ఏపీడీగా శ్రీనివాస విశ్వనాధ్



**దెందులూరు, సెప్టెంబర్ 8 నవభూమి:** పదోన్నతిపై మారేడుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ను అల్లూరు సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ డ్వామా ఏపీడీగా ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం రంపచోడవరం ఎంపీడీఓగా శ్రీనివాస విశ్వనాథ్ అదనపు సేవలు అందిస్తున్నారు. ఏలూరు జిల్లాకు డీపీఓగా సేవలు అందించి మారేడుమిల్లికి బదిలీపై వచ్చిన శ్రీనివాస విశ్వనాథ్ గత సంవత్సర కాలంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం విశేష సేవలు అందించి అందరు మన్ననలు పొందారు. ఎంపీడీఓగా విధులు జాయిన్ అయిన కాలం నుండి వరుసగా 12 నెలలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణిలో మారేడుమిల్లి మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపి రికార్డు సృష్టించారు. దేశంలో ఆస్పిరేషన్ బ్లాకుకు ఎంపిక కాబడిన మారేడుమిల్లి మండలాన్ని విద్యా, వైద్యం, పౌష్టికాహారం, సుస్థిర ఆర్థిక ప్రగతి తదితర అంశాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో, దక్షిణ భారతదేశంలో ఎనిమిదో స్థానంలో నిలిపి ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి కారణమై నందుకు నీతి అయోగ్ జాతీయ పురాష్కారాన్ని అందు కున్నారు. ఎంపీడీఓగా శ్రీనివాస విశ్వనాథ్ సేవా కాలంలో పంచాయతీ రాజ్ ఇన్స్టిట్యూషన్స్ బలోపేతం, పీసా చట్టం అమలు, ఆది కర్మయోగి ఆదివాసీ గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారీ, జల్ జీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు అందించడం, యోగాంధ్రా తదితర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు విశేష కృషి చేసి ఉన్నత అధికారుల నుంచి పురస్కారం అందుకున్నారు. మారేడుమిల్లి మండలంలో పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా గిరిజనులు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని 'హెూమ్ స్టే ప్రణా ళికలు' తయారీకి కృషి చేసిన శ్రీని వాస విశ్వనాథ్ ప్రజా అధికారిగా, ప్రజా ప్రతినిధుల మన్ననలు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది మంది నిరుపేదలకు ఇస్తున్న సామాజిక భద్రతా పథకానికి ఎన్టీఆర్ భరోసా పేరును సూచించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకున్న శ్రీనివాస విశ్వనాథ్ మాజీ సైనికుడు కూడా. శ్రీనివాస విశ్వనాథ్ గతంలో పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల డీపీఓగా, ప్రకాశం, బాపట్ల జిల్లాల ఈడీ ఎస్సీ కార్పొరేషన్ గా అత్యుత్తమ సేవలు అందించి ప్రభుత్వ నుంచి ప్రశంసలు అందుకున్నారు. కలెక్టర్ దినేష్ కుమార్ నుంచి పురాష్కారాన్ని అందుకుంటున్న శ్రీనివాస విశ్వనాథ్.

## ఫెస్టివల్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**

**బాపట్ల – నవభూమి :** బీచ్ ఫెస్టివల్ ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 26, 27, 28 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు భద్రత ఏర్పాట్ల నిమిత్తం నాలుగు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు నియమించాలని చెప్పారు. ఒక రోజుకి కనీసం 80 వేల నుంచి లక్షమంది వరకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున, పర్యాటకుల సంఖ్యకు తగినట్టుగా సరిపడా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల కొరకు హెలి రైడ్స్, పారా గ్లైడింగ్, కయాకింగ్, పారాసైలెంగ్, ఫోర్ వీలర్స్ రైడ్స్, గుర్రాలు, ఒంటెలు ప్రదర్శన, జెయింట్ వీల్, డ్రాగన్ ట్రైన్, రంగులరాట్నం, కొలంబస్, బ్రేక్ డ్యాన్స్, రైడ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు అత్యంత ఆహ్లాదం, సరదాగా, సంతోషంతో గడిపే వాతావరణం కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులతో పాటు మెరైన్ పోలీసులు అందుబాటులో ఉంటారని చెప్పారు. బీచ్ ఫెస్టివల్ కు వచ్చే ప్రజలు అధైర్య పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ప్రాచుర్యం పొందిన ఆహార పదార్థాలు ప్రదర్శన, విక్రయాల కొరకు 100 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. సూర్యలంక బీచ్ ను విద్యుత్ వెలుగులతో నింపాలన్నారు. పర్యాటకుల కొరకు 200 డ్రెస్ చేంజింగ్ రూమ్స్, 350 మరుగుదొడ్లు, బాతింగ్ షవర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించిన నేపథ్యంలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మూడు రోజుల వేడుకలకు లక్షలాదిమంది ప్రజలు వస్తున్నందున పారిశుద్ధ్య కార్యక్రమాలు భారీగా చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసేలా అవగాహన కల్పించాలన్నారు. బీచ్ వాలీబాల్, కబాడీ, కో కో, బాక్సింగ్ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. జాతీయస్థాయి క్రీడాకారులు హాజరవుతారని, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కాల్ సెంటర్, పోలీస్ పెట్రోలింగ్ ఉండేలా చూడాలన్నారు. బీచ్ ఫెస్టివల్ ను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ చెప్పారు. వేడుకల నోడల్ ఆఫీసర్ గా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి వ్యవహరిస్తారన్నారు. వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు, విధుల కేటాయింపులను వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకేలా సూర్యలంక సముద్రతీర సంబరాలు

**ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**



**బాపట్ల – నవభూమి :** ప్రకృతి మణిహారం సూర్యలంక సముద్ర తీరం సాగరసంబరాలకు ముస్తాబయింది. ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అద్వితీయంగా ఆతిథ్యం ఇచ్చేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు. ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యే ఈ సంబరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సుందరమైన సముద్ర తీరం పులకించేలా, అశేష పర్యాటక జనం పరవశించేలా ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 97 కోట్ల రూపాయలు సూర్యలంక అభివృద్ధి కోసం కేటాయించటం హర్షణీయమని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు, భవిష్యత్తులో ఈ పర్యాటక కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తీసుకొచ్చే విధంగా జరిగే కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న సాగర సంబరాలు అంబరాన్ని తాకేలా అద్భుత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు.. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును స్వయంగా కలిసి సూర్యలంక తీరంలో చేపడుతున్న కార్యక్రమాల ఏర్పాట్లను వివరించినట్లు తెలిపారు. సూర్యలంక అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన అనేక అంశాలను ముఖ్యమంత్రి తో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చర్చించారు. ఈ సముద్ర తీరాన్ని అభివృద్ధి చేయటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని నరేంద్ర వర్మ అన్నారు. బీచ్ ఫెస్టివల్ కు సంబంధించి ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. బాపట్ల సూర్యలంక తీర అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎంతో ముందు చూపుతో ఉన్నారని నరేంద్ర వర్మ తెలిపారు. భవిష్యత్తులో బాపట్ల సూర్యలంక సముద్రతీరం పర్యాటక రంగాన కీలక భూమిక పోషించే అరుదైన అవకాశాలు అందిపుచ్చుకోబోతుందని నరేంద్ర వర్మ తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం బాపట్ల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి, రాబోయే రోజుల్లో బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయవలసిన నిధుల గురించి ముఖ్యమంత్రి తో చర్చించారు అదేవిధంగా ఇటీవల సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత బస్సు పథకం అమలు చేసినందుకు బాపట్ల నియోజకవర్గ మహిళల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## కొప్పాకలో ఆర్‌సిఎం చర్చిలో 21వ వేళాంగిణీ మాత వార్షికోత్సవ వేడుకలు



**దెందులూరు సెప్టెంబర్ 8 నవభూమి. :** దేవుని యందు భయభక్తులు కలిగి క్రమశిక్షణతో సేవ,దయ, శాంతి, కరుణ గుణం కలిగి మంచి మార్గంలో జీవనం కొనసాగించాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు నియోజకవర్గం లోనిపెదవేగి మండలం కొప్పాక గ్రామంలో ఆర్ సి ఎం చర్చిలో 21 వ వేళాంగిణి మాత వార్షికోత్సవ వేడుకల్లో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పాల్గొని గ్రామస్తుల కొరకు ప్రజల కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘం కోసం అన్ని రకాల ప్రజల కోసం ప్రత్యేక ఆరాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెదపాడులో అక్షరాస్యత దినోత్సవం



**దెందులూరు సెప్టెంబర్ 8 నవ భూమి :** పెదపాడు శాఖా గ్రంథాలయం నందు సోమవారం "అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని" పురస్కరించుకొని ముందుగా గ్రంథాలయాధికారి శ్రీ డి. జాన్ బాబు సరస్వతి దేవి చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగినది ఆయన మాట్లాడుతూ అక్షరాస్యతను పెంపొందించుటకు ప్రభుత్వం విద్యార్థిని, విద్యార్థులకు వ్యక్తులు ,సంఘాలకు వయోజన విద్య ద్వారా ఎంతో కృషి జరుగుచున్నది. కుటుంబంలోని తల్లి అక్షరా స్యురాలైతై కుటుంబం మొత్తం అక్షరాస్యులుగా ఉండుటకు అవకాశం ఉంది గనుక ప్రజలందరూ నిరక్షరాస్యతను వదిలి అక్షరాస్యత వైపునకు వెళ్లాలని అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనినారు పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు స్నాక్స్ పంచ్ పెట్టడం జరిగిందని తెలియజేశారు.

## హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ

**ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్**




**బాపట్ల – నవభూమి :** ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ (హెచ్ఐవి/ఎయిడ్స్, డ్రగ్ డి అడిక్షన్) పై అవగాహన కొరకు రూపొందించిన హ్యాండ్ బుక్ (60 రోజుల పాటు ) హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ. జిల్లా లోని స్కూల్స్ , కళాశాల లో , గ్రామాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహ కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన హ్యాండ్, హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో లో జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొనారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. ఎస్. విజయమ్మ మాట్లాడుతూ జిల్లా లో రెండు నెలల పాటు (ఆగస్టు 12 తేదీన నుంచి అక్టోబర్ 12 వ తేదీ వరకు) ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ (హెచ్ఐవి/ఎయిడ్స్ , డ్రగ్ డి అడిక్షన్) కార్యక్రమం జరుగుతుందని , ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్ పై రూపొందించిన హ్యాండ్ బుక్ , హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ చేస్తున్నామని, ఈ ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ కి జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖలు సహకరించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎమ్. మెర్సియ, డి ర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా లె ప్ర సి ఎయిడ్స్ , టిబి అధికారి డాక్టర్ మహమ్మద్ సాదిక్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది హెల్ప్ టిఇ ప్రాజెక్టు డైరెక్టర్ సాగర్ పాల్గొన్నారు.

## పరీక్షకు అనుమతించలేదని ప్రొఫెసర్‌పై కత్తితో దాడి



**నూజివీడు-నవభూమి:** పరీక్షకు అనుమతించలేదని ఆగ్రహంతో ఊగిపోయిన ఓ ఎంటెక్ విద్యార్థి.. ప్రొఫెసర్‌పైనే కత్తితో దాడికి దిగి తీవ్రంగా గాయపరిచాడు. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం వడ్డిగూడెంకు చెందిన మద్ది వినయ్ పురుషోత్తమ్ నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఎంటెక్ చదువుతున్నాడు. అయితే, 74 శాతం హాజరు లేకపోవడంతో సోమవారం వినయ్‌ను పరీక్షలకు అనుమతించలేదు. ఆగ్రహానికి గురైన వినయ్.. కత్తితో ప్రొఫెసర్ గోపాలరాజుపై దాడికి పాల్పడ్డాడు. గాయపడిన గోపాలరాజును ఆస్పత్రికి తరలించారు. పోలీసులు... హత్యాయత్నం కేసు నమోదు చేసి వినయ్‌ను అరెస్టు చేశారు. కాగా, ప్రొఫెసర్ గోపాలరాజుపై ఎంటెక్ విద్యార్థి దాడికి పాల్పడటాన్ని మంత్రి లోకేశ్ సోమవారం తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ లేమి, హింసా ప్రవృత్తిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోని పేర్కొన్నారు.